తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక








# ఎమ్మెల్యే సామేల్‌పై

# తుంగతుర్తి కాంగ్రెస్ కేడర్ తిరుగుబాటు

## సేవ్ కాంగ్రెస్ అంటూ రోడ్డెక్కిన కార్యకర్తలు

- అర్వపల్లిలో భారీ బహిరంగ సభ..హైవేపై రాస్తారోకో
- 9 మండలాల నుంచి భారీగా తరలివచ్చిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు
- ఎమ్మెల్యే కబంధ హస్తాల నుంచి కాంగ్రెస్‌ను కాపాడాలంటూ నినాదాలు
- పార్టీలో చిచ్చుపెట్టిన కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకం
- వలసవాదులతో అసలు కాంగ్రెస్ కేడర్‌ను అణిచివేస్తున్నారని మండిపాటు
- ఇక ఊరుకునేది లేదని..తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమని నాయకులు, కార్యకర్తల హెచ్చరిక
- వివాదంపై సైలెంట్‌గా ఉన్న ఎమ్మెల్యే సామేల్

ప్రజావారధి/మోత్కూరు

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌పై కాంగ్రెస్ కేడర్ తిరుగుబాటు చేసింది. తాజాగా ప్రకటించిన కాంగ్రెస్ మండలాల అధ్యక్షుల నియామకంతో కాంగ్రెస్ కేడర్ ఒక్కసారిగా భగ్గుమంది. ఇంతకాలం సైలెంట్‌గా ఉన్న పార్టీలో కాంగ్రెస్ మండలాల అధ్యక్షుల నియామకంలో ఎమ్మెల్యే సామేల్ ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం పార్టీలో చిచ్చు పెట్టినట్టయ్యింది. బీఆర్ఎస్ నుంచి వచ్చిన నాయకులకు పార్టీ అధ్యక్ష పదవుల్లో పెద్దపీట వేయడంతో నాయకులు, కార్యకర్తలు రగిలిపోతున్నారు. అధ్యక్షుల నియామక ప్రకటనతో తుంగతుర్తి కాంగ్రెస్‌లో తీవ్ర ప్రతిఘటన రావడంతో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి పార్టీలో సంప్రదింపులు లేకుండా ఏకపక్షంగా ప్రకటించిన పార్టీ అధ్యక్షుల నియామకాన్ని కార్యకర్తలతో సంప్రదింపులు పూర్తయ్యే వరకు నిలిపివేయాలని కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌లకు లేఖలు రాశారు. దీంతో నియోజకవర్గ కాంగ్రెస్‌లో అసలు కాంగ్రెస్, వలసవాదులు అన్నట్టుగా పోరు మొదలైంది.

### సేవ్ కాంగ్రెస్ అంటూ రోడ్డెక్కిన కార్యకర్తలు

### అర్వపల్లిలో భారీ బహిరంగ సభ ..హైవేపై రాస్తారోకో

ఎమ్మెల్యే సామేల్ ఒంటెద్దు పోకడలతో నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను నాశనం చేస్తున్నారని, ఎమ్మెల్యే కబంధ హస్తాల నుంచి పార్టీని కాపాడాలని సేవ్ కాంగ్రెస్ అంటూ కార్యకర్తలు రోడ్డెక్కారు. నియోజకవర్గంలోని అర్వపల్లి మండల కేంద్రంలో పార్టీ సీనియర్ నాయకులు దరూరి యోగానందాచార్యులు ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గంలోని 9 మండలాల నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం అర్వపల్లి చౌరస్తాలో నేషనల్ హైవేపై బైఠాయించి రాస్తారోకో చేశారు. సేవ్ కాంగ్రెస్.. ఎమ్మెల్యే కబంధ హస్తాల నుంచి కాంగ్రెస్‌ను కాపాడాలని ప్లకార్డులతో నినాదాలు చేశారు. కొన్నేండ్లుగా పార్టీ కోసం పని చేస్తున్నామని, గత ఎన్నికల్లో వలస వచ్చినా పార్టీ నిర్ణయానికి కట్టుబడి మందుల సామేల్‌ను కష్టపడి ఎమ్మెల్యేగా గెలిపించామన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచే సామేల్ అసలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పట్టించుకోకుండా అణిచివేస్తున్నారని, వలస వచ్చిన నాయకులకు పెద్దపీట వేస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టిస్తున్నారని ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకాలం పార్టీ కోసం అన్నీ భరించామని, ఎమ్మెల్యే సామేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీనే నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఇంటెలిజెన్స్ వ్యవస్థ ద్వారా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న తీరుపై, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి, నాయకులు, కార్యకర్తలు పడుతున్న బాధలను అధిష్ఠానం తెలుసుకోవాలని కోరారు. పార్టీలో సీనియర్లు, కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకోకుండా నియమించిన 8 మండలాల అధ్యక్షుల నియామకాన్ని వెంటనే రద్దు చేయాలని, నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే అధ్యక్షులను నియమించాలని డిమాండ్ చేశారు.

### ఎమ్మెల్యే సామేల్ సైలెంట్

ఈ వివాదంపై ఇప్పటి వరకు ఎమ్మెల్యే సామేల్ ఎక్కడా స్పందించకుండా సైలెంట్‌గా ఉండిపోయారు. కొత్తగా ప్రకటించిన 8 మండలాల అధ్యక్షుల నియామకంపై నాయకులు, కార్యకర్తలు జిల్లా, రాష్ట్ర నాయకత్వాలకు ఫిర్యాదులు చేస్తున్నారు. ఎమ్మెల్యే ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికే పెద్దపీట వేస్తున్నారని, పార్టీ కోసం పనిచేసిన నాయకులను, కార్యకర్తలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, తాము పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెడుతున్నారు. పార్టీ అధ్యక్షుల నియామకంపై నాయకులు, కార్యకర్తల ఫిర్యాదుల నేపథ్యంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కూడా పార్టీ అధ్యక్షుల నియామకాలను నిలిపివేయాలని పార్టీ అధిష్ఠానానికి లేఖలు రాయడంతో ఈ పంచాదికి మరింత ఆజ్యం పోసినట్టయ్యింది. ఎమ్మెల్యే తీరుపై అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలే రచ్చకెక్కడంతో నియోజకవర్గంలో హాట్ టాపిక్ అయ్యింది. కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు కోరుకున్న మార్పు ఇదేనా అంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారు. భువనగిరి ఎంపీ చామల లేఖలు రాయడం, ఎమ్మెల్యే కబంధ హస్తాల నుంచి కాంగ్రెస్‌ను కాపాడాలని సేవ్ కాంగ్రెస్ అంటూ కార్యకర్తలు రోడ్డెక్కడంతో ఇటు ఎమ్మెల్యే సామేల్ అటు పార్టీ అధిష్ఠానం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. అధికారిక విదేశీ పర్యటనలో ఉన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఇవ్వాలో, రేపో హైదరాబాద్ రానుండగా ఈ పంచాది ఏ మలుపు తీసుకుంటుందో..వెయిట్ అండ్ సీ.

# మోత్కూరు మున్సిపాలిటీలో..

# మున్సిపల్ కమిషనర్ వర్సెస్ కౌన్సిలర్లు

- రూ.15 కోట్ల నిధులపై టెండర్ నోటిఫికేషన్ ఇచ్చిన కమిషనర్
- పాలకవర్గంకు సమాచారం లేకుండా ఎలా వేస్తారంటూ ఫైర్
- నేటి సాయంత్రంతో ముగియనున్న నోటిఫికేషన్ గడువు
- నిధులు పక్కదారి పట్టించేందుకేనని కౌన్సిలర్ల ఆరోపణ
- మరింతగా ముదురుతోన్న వివాదం

| |
|---|
| Tender ID |
| 711960 |
| Enquiry/IFB/Tender Notice Number |
| E1/MCM/19/2025-26 |
| Name of Work |
| Laying of BT roads various wards in Mothkur Municipality,Laying of CC roads in various wards in Mothku Municipality, Construction of Dr B.R. Ambedkar, Bapu Jagjeevan Ram Study circles, construction of compound wall at Govt. Jr. College, Library and Dumping yard and Development of junctions, parks and Beautification in Mothkur Municipality Under Nagarabhivrudhi Funds-2nd call |
| Tender Category |
| Works |
| Tender Type |
| OPEN |
| Estimated Contract Value |
| 116322277.00 |
| Bid Submission Closing Date |
| 06/07/2026 04:30 PM |
| Tender Evaluation Type |
| Percentage |

**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు మున్సిపాలిటీకి మంజూరైన రూ.15 కోట్ల నిధులపై వివాదం మరింతగా ముదురుతోంది. మున్సిపల్ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీకి రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయగా, ఆ నిధులతో చేపట్టే పనులను అప్పటికే ఎమ్మెల్యే సామేల్ ఖరారు చేయడం, ఆ పనులు సింగిల్ టెండర్‌తో ఎమ్మెల్యే అనుచరునికే దక్కడం, తమకు తెలియకుండా పనులు ఎలా చేస్తారంటూ కౌన్సిలర్లు కౌన్సిల్‌లో రద్దు తీర్మానం చేయడంతో ఆ వివాదం మొదలైంది. ఎమ్మెల్యే మందుల సామేల్ చెప్పినా కాంగ్రెస్ కౌన్సిలర్లు వెనక్కి తగ్గకపోవడంతో ఆ పంచాది గతకొన్ని రోజులుగా సైలెంట్‌గా ఉంది. కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ నర్సయ్య పాలకవర్గానికి, కౌన్సిలర్లకు కనీస సమాచారం ఇవ్వకుండా టెండర్ నోటిఫికేషన్ వేయడంతో కమిషనర్‌పై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ ఎమ్మెల్యే తొత్తుగా మారి నిధులను పక్కదారి పట్టించేందుకే దొడ్డిదారిన టెండర్ నోటిఫికేషన్ వేశారని కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు.

## గత నెల 29 నోటిఫికేషన్

రూ.15 కోట్ల నిధులకు సంబంధించి వాటితో చేపట్టే పనులపై మోత్కూరు మున్సిపల్ కమిషనర్ గత నెల 29న టెండర్ నోటిఫికేషన్ వేసినట్టు తెలిసింది. ఈనెల 6న సాయంత్రం 4.30 గంటలకు టెండర్ గడువు ముగియనుంది. విషయం ఆలస్యంగా తెలియడంతో కౌన్సిలర్లు కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. తమకు కనీస సమాచారం లేకుండా కౌన్సిలర్ల తీర్మానం, పాలకవర్గం అనుమతి లేకుండా స్వంత నిర్ణయంతో నోటిఫికేషన్ ఎలా వేస్తారని కౌన్సిలర్లు కమిషనర్‌ను నిలదీసినట్టు తెలిసింది. పై నుంచి ఒత్తిడి ఉందని, అయినా మీకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఏముందని కమిషనర్ సమాధానం ఇవ్వడంతో ఆయనపై తీవ్రంగా మండిపడినట్టు తెలిసింది. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్‌తో కుమ్మక్కై నిధులు పక్కదారి పట్టించేందుకే దొడ్డిదారిన మున్సిపల్ కమిషనర్ నోటిఫికేషన్ వేశారని కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తమకు ప్రజల అవసరాలకు ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులను పారదర్శకంగా ఖర్చు చేయాల్సిన బాధ్యత ఉందని, పాలకవర్గం తీర్మానం లేకుండా నోటిఫికేషన్ వేసే అధికారం మీకెక్కడిదని ప్రశ్నించినట్టు సమాచారం. కమిషనర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరుపై తాడోపేడో తేల్చుకోవడానికి కౌన్సిలర్లు సిద్ధమైనట్టు తెలిసింది. కమిషనర్‌పై కలెక్టర్, స్టేట్ కమిషనర్, ఎంపీ చామలకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైనట్టు సమాచారం.

## మరింతగా ముదురుతోన్న వివాదం

రూ.15 కోట్ల నిధులపై ఇప్పటికే ఎమ్మెల్యే సామేల్, కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య వివాదం నడుస్తుండగా, ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్ సమాచారం లేకుండా వేసిన నోటిఫికేషన్‌పై వివాదం మరింతగా ముదురుతోంది. గతంలో వేసిన నోటిఫికేషన్‌లో సింగిల్ టెండర్‌తో ఎమ్మెల్యే సామేల్ అనుచరుడు పనులు దక్కించుకోగా కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా, పాలకవర్గం అనుమతి లేకుండా ఎలా ఖరారు చేస్తారంటూ ఎమ్మెల్యే, కౌన్సిలర్ల మధ్య పంచాది జరిగింది. దీంతో ఎంపీ, ఎమ్మెల్యే వర్గాలుగా విడిపోయిన కాంగ్రెస్ కౌన్సిలర్లు టెండర్‌ను రద్దు చేసిన తీర్మానంపై ఎంపీ వర్గానికి చెందిన ఆరుగురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ ముగ్గురు కౌన్సిలర్లు మొత్తం 9 మంది సంతకాలు చేసి కలెక్టర్‌కు పంపించారు. ఎమ్మెల్యే వర్గానికి చెందిన చైర్మన్‌తో పాటు మరో ఇద్దరు కౌన్సిలర్లు మాత్రమే సంతకాలు చేయకుండా ఎమ్మెల్యే ఆమోదించిన పనులకే ఒకే చెప్పాలంటూ సంతకాలు చేయలేదు. మెజార్టీ కౌన్సిలర్లు చేసిన తీర్మానంతో ఆ టెండర్ రద్దయ్యింది. అప్పుడున్న కమిషనర్ బదిలీ కావడం, కొత్త కమిషనర్ రావడం..ఆ నిధులకు నోటిఫికేషన్ వేయడంతో ఈ వివాదం మళ్లీ రగులుతోంది.

| |
|---|
| Department Name |
| MUNICIPALITIES - TELANGANA |
| Circle/Division |
| MUNICIPALITIES - TELANGANA-Mothkur Municipality |
| Tender ID |
| 711960 |
| Enquiry/IFB/Tender Notice Number |
| E1/MCM/19/2025-26 |
| Name of Project |
| Laying of BT roads, CC roads, Construction of Study circles, construction of Municiplaity |
| Name of Work |
| Laying of BT roads various wards in Mothkur Municipality,Laying of CC roads Jagjeevan Ram Study circles, construction of compound wall at Govt. Jr. Co Beautification in Mothkur Municipality Under Nagarabhivrudhi Funds-2nd ca |
| Estimated Contract Value(INR) |
| 116322277.00 ( Eleven Crore Sixty Three Lakh Twenty Two Thousand Two |
| Package number |
| N/A |
| Period of Completion/ Delivery Period (in months) |
| 12 |
| Type of Work |
| Civil Engineering Works |
| Bidding Type |
| OPEN |
| Bid Call (Numbers) |
| Short Tender Notice - 1st Call |
| Tender Category |